1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కామారెడ్డి మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు 4 వార్డ్ కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, 29 వార్డు కౌన్సిలర్ అస్మా అఫ్రీన్ అంజద్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో కి చేర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలు, రెండు గ్యారెంటీలు పూర్తి చేసి, చేయబోయే నాలు గ్యారెంటీ లకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు మహమ్మద్ ఇసాక్ షేరు, చాట్ల వంశీ. మాజీ కౌన్సిలర్‌అంజద్. ఐర్నీని సందీప్. పిడుగు సాయిబాబా. అరవింద్ తదితరులున్నారు.

రేపు విజయోత్సవ సభ

విజయవంతం చేయండి : కాంగ్రెస్



మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్ రావు ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటిసారిగా మండల కేంద్రానికి బుధవారం వస్తుండడంతో ఎమ్మెల్యే ర్యాలీ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ ర్యాలీలో పాల్గొని అనంతరం పాపనేశ్వర ఆలయంలో నిర్వహించే సభను విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణం పట్ల మహిళలు ఖుషి

- మగవారి ఇబ్బందులపై క్యాబినెట్‌లో చర్చించాం
- త్వరలో అదనపు బస్సులు
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణా పథకాన్ని మహిళలు సంతోషంగా ఉపయోగించుకుంటున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఆర్మూర్ పట్టణంలోని బస్టాండ్‌లో సోమవారం ఉచిత బస్సు ప్రయాణా పథకం అమలు తీరుపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకం అమలు జరిపినప్పటి నుంచి ఇప్పటివరకు నాలుగు కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు పెరిగి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఉన్న దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లలో ఆదాయం పెరిగిందని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల మగవారికి ఇబ్బందులు కలుగుతున్నాయని మా దృష్టికి వచ్చిందని ఆ విషయాన్ని క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించామని, త్వరలోనే అదనపు బస్సులు ఆర్టీసీలోకి వస్తాయని ఆ సమస్య త్వరలోనే



మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్

సమసిపోతుందని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ ఏర్పడగానే ఇంత త్వరగా పథకాన్ని అమలు చేస్తారని మహిళలు అనుకోలేదని అన్నారు.

ఆర్టీసీ ఆస్తులు కబ్జా చేస్తే చర్యలు

ఆర్టీసీ ఆస్తులు ఎవరైనా కబ్జా చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే ఆర్టీసీ కి సంబంధించిన బకాయిలు పెండింగ్‌లో ఉంటే నోటీసులు జారీ చేసి వసూలు చేస్తామని అన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలకు సంబంధించి 28వ తారీకు నుంచి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభల్లో, వార్డు సభల్లో మీ దగ్గరికి వచ్చే అధికారులకు నాలుగు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ కుమార్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ రెడ్డి, నిజాంసాగర్ కెనాల్ మాజీ చైర్మన్ యల్లా సాయిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాపల్లి జీవన్ , వెంకటేష్ రావ్ పటేల్ ,చుక్క శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ ,నందిపేట్ మండల అధ్యక్షులు మంద మహిపాల్ ఫాయిమ్ ,మురళి ,అజ్జు , కోల వెంకటేష్ ,జీమ్మి రవి , నూతపల్లి గంగా రెడ్డి ,పిప్రి సాయిరెడ్డి మహమూద్ ,హబీబ్ , బాలకిషన్ , నియోజకవర్గ నాయకులు కర్యకర్తలు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కామారెడ్డి



ప్రార్థనలో పాల్గొన్న యువతులు

ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని పలువురు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. సమీప చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నిజామాబాద్, కామారెడ్డిలోని సిఎస్ఐ, చర్చితో పాటు వివిధ చర్చిలలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఏసుప్రభు బోధనలను పాదర్లు వినిపించగా ఆలకించారు. కామారెడ్డి మండలలోని షాపూర్ గ్రామ శివారులో గల చర్చిలలో ఫాదర్ ల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ దాస్ ఎల్లం మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజును ప్రపంచ ప్రజలు జరుపుకునే ప్రత్యేకమైన పండుగని, యేసు క్రీస్తు పుట్టిన రోజు ప్రజలందరికీ సంతోషం కలగజేసే ప్రపంచ పండగ అని అన్నారు. యేసు క్రీస్తు బోధనలు మానవాళికి అనుసరణీయమని ఆయన బోధలు మానవాళి మనలను పునరుద్ధరించేవని తెలిపారు. మానవ విలువలు నేర్పిన ఆయన బోధనలు అనుసరిస్తే మనిషి ని మనిషిగా ప్రేమించే గుణం అలవాటు పడుతుంద న్నారు.



కామారెడ్డిలో..



నిజామాబాద్‌లో

మానవతా విలువలు నేర్పిన మహనీయుడని ఆయనను కీర్తనలు పాడి కొనియాడారు. రక్షించే ప్రభువు అని ఆరాధించారు. అందుకే ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు అని బోధ చేశారు అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుగుణ విక్టోరియా, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో ఇసుక డంపింగ్

- పట్టని అధికారులు



ఎక్కడ పడితే అక్కడ ఇసుక డంప్‌లు..

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సలాబత్పూర్ గ్రామ ప్రాంతాల్లో అలాగే హెచ్ కేలూర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక డంపింగ్ జోరుగా కొనసాగుతున్నాయి. అయినా వాటిపట్ల సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలించి మన రాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో పెద్ద ఎత్తున డంపింగులు చేసుకుని మహారాష్ట్రకు రాత్రి వేళల్లో తరలిస్తున్నట్లు ప్రజల్లో ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆ రెండు గ్రామాల పరిసరాల్లో పెద్ద ఎత్తున ఇసుక డంపింగ్‌లు కండ్ల ముందర కనిపిస్తుంటే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం అనేక అనుమానాలకు తావిస్తుంది. ఇసుక అక్రమ దందాకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఇసుక తరలించే వారికి భయం లేకుండా భారీ మొత్తంలో డంపింగ్ చేసి మహారాష్ట్రకు తరలిస్తున్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు. వేలాది రూపాయలు అక్రమ సంపాదన చేసుకుంటుంటే మంజీరా నది అక్రమ ఇసుక దారులకు సొంత పట్టాగా మారుతుంది. అక్రమ ఇసుక రవాణా దారులకు అధికారుల నుండి భయం లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సలాబత్పూర్ హెచ్ కేలూరు గ్రామాల్లో అలాగే పరిసర ప్రాంతాల్లో నిఘా పెడితే పెద్ద మొత్తంలో ఇసుక పట్టు పడుతుందని అలాంటి ఇసుక జప్తు చేసి వేలంపాట వేస్తే సర్కారు ఖజానాకు వేలాది రూపాయలు సమకూరుతాయని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు అక్రమ ఇసుక పట్ల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మనుస్మృతితో అసమానతలు

- అశాస్త్రీయ, అమానవీయమైన మనుధర్మశాస్త్రాన్ని నిషేధించాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా భారత దేశంలో సామాజిక అసమానతలను మనుస్మృతి సృష్టించిందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. వివక్షతకు మను అధర్మ శాస్త్రమే మూలమని, ఆశాస్త్రీయమైన అమానవీయమైన మనుధర్మ శాస్త్రాన్ని నిషేధించాలని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక ఎస్సీ హాస్టల్ ముందు మనుస్మృతి ప్రతులను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు వాగ్మారే విశాల్ మాట్లాడుతూ.. దేశంలో నూటికి 90శాతం మందికి చదువు సంపదలు దూరం చేసి కేవలం 10 శాతం మందికోసం మెజార్టీ ప్రజలను బానిసలుగా మార్చిందన్నారు. మనువాదాన్ని ఈ దేశ మట్టిలోనే పాతరేయాలని పిలుపునిస్తూ 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మను ధర్మ శాస్త్రాన్ని మహారాష్ట్రలోని మహద్ పట్టణం చౌదార్ చెరువు మంచినీళ్ల పోరాటం ప్రారంభిస్తూ రాయగడ్ జిల్లాలో వేలాది మందితో కలిసి దహనం చేశారన్నారు. అదే సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా మనుధర్మ శాస్త్రానికి ప్రజలు నిప్పు పెడతారని చెప్పారు.

అసంబద్ధ మైన, అనాగరికమైన ఆలోచనల ద్వారా వేల సంవత్సరాలుగా మనుషుల మధ్య సామాజిక అంతరాలు సృష్టించింది మనుస్మృతేన న్నారు. భారతదేశంలో మెజార్టీ ప్రజలకు సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను దూరం చేయడానికి దుర్మార్గమైన కర్మ సిద్ధాంతాన్ని నమ్మించడానికి ప్రపంచంలో మరెక్కడలేని విధంగా ఈ దుర్మార్గపు సిద్ధాంతం మన దేశంలో బ్రాహ్మణీయ మనువాద శక్తులు అమలు చేస్తున్నాయ న్నారు. దాని దుష్ఫలి తాలు నేటికి అనేక అసమానతలకు మూలాలుగా కొనసాగుతున్నా యన్నారు. సకల సంపదలను మెజార్టీ ప్రజలకు నిషేధించిన మనుస్మృతి భావాల ను తుదముట్టించ కపోతే ఈ దేశ ప్రజలు వేల ఏండ్లుగా అనుభవిస్తున్న అన్ని రకాల వివక్షతలు అసమానతలు దోపిడీ వంశపారం పర్యంగా కొనసాగి కొందరు కోటీశ్వర్లుగా, కోట్లాది మంది బికార్లుగా శాశ్వతంగా నిలబెడే ప్రమాదం ఉందన్నారు. మనుధర్మశాస్త్రం భారతీయ సమాజాన్ని గతంలోను, ఇప్పుడు విస్తృతంగా ప్రభావితం చేస్తుందన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యాన్ని కాపాడటానికి, దోపిడివ్యవస్థ రక్షణకై పుట్టిందే మనువాదం అన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనన్న భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతిని ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి ఆర్ఎస్ఎస్ లు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని ఆ భావజా లాన్ని మట్టిలో పాతరేసి రాజ్యాంగాన్ని ఎత్తిపట్ట డానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజ్యాంగ రక్షకులంతా ఏకమై బిజెపి మనువాద విధానాలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు సందీప్, సందేశ్, శివ, రాజు, అజయ్ పాల్గొన్నారు.



మనుస్మృతి ప్రతులు దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

వాణిజ్య పంటలు పండించాలి

మిర్చి పంటను పరిశీలించిన చైర్మన్



మిరప దిగుబడి పరిశీలిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-సదాశివనగర్

రైతులు వాణిజ్య పంటలను పండిస్తూ అధిక లాభాలు పొందాలని అడ్లూర్ ఎల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ మర్రి సదాశివరెడ్డి సూచించారు. మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్ వద్ద పండుమిర్చి పండిస్తున్న భూంపల్లికి చెందిన రైతు నారాయణ వ్యవసాయ క్షేత్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. పండుమిర్చి వరుగు కొరకు పండించినట్లయితే అధిక లాభాలు ఉన్నాయని చైర్మన్ తెలిపారు. భూమిని లోతు దుక్కి దున్ని మల్చింగ్ సీటు డ్రిప్పు సమకూర్చుకొని పశువుల ఎరువు, కోళ్ల పెంట, మేక ఎరువు లాంటి సేంద్రియ ఎరువులను తోలుకొని అద్భుతమైన దిగుబడులు సాధిస్తున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలో నాటిన మిర్చి పంట ప్రస్తుతం పూర్తిగా విరగగాసి అమ్మకానికి సిద్ధంగా ఉందని రైతు తెలిపారు. స్థానిక ప్రజలు ఆ మిర్చి వరుగును చూసి కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. రైతు ఆ పంటను ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి వరంగల్, గుంటూరు మార్కెట్లో అమ్మకానికి తీసుకెళ్తానని తెలిపాడు. ఈ పంట ఎకరానికి సుమారు 30 క్వింటాళ్ల వరుగు దిగుబడి వస్తున్నట్టు తెలిపారు. రైతులు వాణిజ్య పంటలు పండించి ఆర్థికంగా లబ్ధి పొందాలని చైర్మన్ సూచించారు. ఆయన వెంట రైతుబంధు మండల అధ్యక్షుడు ఏలేటి భూమిరెడ్డి, కుప్రియాల మాజీ ఉప సర్పంచ్ సాయ గౌడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సేవ.. ప్రేమ.. క్రిస్మస్

వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతరావు

నవతెలంగాణ-బిచ్కుంద/నిజాంసాగర్



బిచ్కుందలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రేమ భావాన్ని, సేవా, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినం క్రైస్తవులకు పవిత్ర దినంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సంతోషక రంగా నిర్వహిం చుకునే పండుగ క్రిస్మస్ అని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. బిచ్కుంద మండలంలోని ఆయా గ్రామాలలో క్రిస్మస్ పండుగను క్రిస్టియన్లు ఘనంగా నిర్వహించుకున్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ శైలేష్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రజలకు బోధనలు వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు సూచించిన మంచి మార్గంలో ప్రజలు నడవాలని సుఖ సంతోషాలతో జీవించాలని కలిసిమెలిసి పండుగలు చేసుకోవాలని సూచించారు. మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా మీ సోదరుడిగా మీకు అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ధర్పల్లి గంగాధర్, ఎంపిటిసి సురేష్, డిసిసిబి మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు పాషాసెట్, బంజారా నాయకులు నౌషానాయక్, నాయకులు జాఫర్, సిద్దప్పా, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట, నిజం సాగర్, మహమ్మద్ నగర్, అచ్చంపేట, గోర్గల్ గ్రామంలలోనీ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంత రావు పాల్గొని మాట్లాడారు. ప్రేమకు, ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు సందేశం సదా ఆచరణీయమని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన కోరారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, యూత్ అధ్యక్షుడు ఆకాష్, కాంగ్రెస్ కార్యకర్తలు క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు

దరఖాస్తుల స్వీకరణకు సిద్ధమవ్వాలి

- గ్యారెంటీల అమలుపై నేడు అధికారులతో ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణరావు సమావేశం
- కలెక్టర్ జితేశ్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ఆరు గ్యారంటీల అమలు కోసం ఈనెల 28వ తేదీ నుండి జనవరి 6 వరకు సంబంధిత అర్హుల నుండి దరఖాస్తుల స్వీకరణ కోసం చేపట్టే కార్యక్రమానికి జిల్లా మండల అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన పక్కడ్బందీగా అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పూర్వపు జిల్లాలకు మంత్రులను ఇంచార్జిలుగా నియమించిందని ఆయన తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ఇంచార్జి మంత్రిగా నియమించిన రాష్ట్ర మద్యనిషేధ, అబ్కారి, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నిజాంబాద్ కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమావేశమై దిశా నిర్దేశం చేయనున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ కోసం నియోజక వర్గం వారిగా ఆర్డిఓ లను, మండల ప్రత్యేక అధి కారులుగా జిల్లా అధికారు లను, మున్సిపల్ వార్డు వారిగా అధికారులను నియ మించామని కలెక్టర్ తెలి పారు. ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తప్పక హాజరు కావలసిందిగా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిం చుటకు నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలలో ప్రత్యేక అధికారుల బృందాలు ఆయా గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి మహాలక్ష్మి , గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం, 8 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు, రెండు ధపాలుగా దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ప్రజలకు చేరువగా పాలన అందించడానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ పథకం ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం దరఖాస్తుల స్వీకరణ కోసం ఒకరోజు ముందు ఆయా గ్రామాలలో, వార్డుల్లో దండోరా (టామ్ టామ్) వేయించి, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.,

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గ్రామపంచాయతీ, పట్టణ స్థాయిలో వార్డు ఆఫీసులలో కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొ న్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజే యాలని సంబంధిత అధికారులకు ఆయన సూచిం చారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయవలసి ఉంటుందని అధికారులకు సూచించారు.

క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం

నవతెలంగాణ నిజామాబాద్‌సిటీ

క్రీడలు ప్రతీ ఒక్కరికీ అవసరమని, క్రీడల ద్వారా విద్యార్థులకు ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ప్రముఖ ఆత్మీయ విత్వస నిపుణులు తిరునగరి శ్రీహరి పేర్కొన్నారు. అర్సపల్లిలో గల తైక్వాండో అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు తిరునగరి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడలు అత్యంత అవసరమని తల్లిదండ్రులు ఆ దిశగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, పరిశీలనాత్మక దృష్టి పెరుగుతుందని అన్నారు. తైక్వాండో అకాడమి ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు డాక్టర్ అబ్దుల్ ఫరూక్వి ఈ సందర్భంగా తల్లిదండ్రుల త్యాగాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల సాహసోపేతమైన విన్యాసాలు తైక్వాండో ప్రదర్శన అందరిని అలరించాయి. అనంతరం విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానవ హక్కులను వినియోగించుకోవాలి

- జాతీయ ఉపాధ్యాక్షులు, తెలంగాణ చైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న షాహిల్‌ఖాన్

మానవ హక్కులను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని మానవ హక్కుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, తెలంగాణ చైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్ అన్నారు. మనవ హక్కుల హెల్ప్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఉపాధ్యాక్షులు, తెలంగాణ చైర్మన్ మహమ్మద్ సాహిల్ ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొని కామారెడ్డి జిల్లా కమిటిని ఏర్పాటు చేసినట్లు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఏం, ఏ, సలీం తెలిపారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా యం.ఎ . సలీం (న్యాయమూర్తి పదవి విరమణ) తెలంగాణ రాష్ట్ర లీగల్ అడ్వైసర్ గా, కామారెడ్డి జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తారని, ఉపాధ్యాక్షులుగా సుజిత్ కుమార్ ఫులారి, షబానా బేగం (లీగల్ సెల్) సెక్రెటరిగా అలోమోద్దిన్, జైంట్ సెక్రెటరి గా కాలురాం బాటి, సమన్వయ కర్తగా మహమ్మద్ ఖలిల్ ఉల్ , మథర్ పాషా, దోమటి లలిత కు నియమించినట్టు తెలిపారు.

ఈ సందర్భంగా అధ్యక్షుడుగా ఎన్నికైన యం.ఎ . సలీం మాట్లాడుతూ దేశంలోని ఏ వ్యక్తి అయినా స్వేచ్ఛగా బతికే హక్కు ఉందని, అతని హక్కులకు భంగం కలిగించినా, అన్యాయంగా ఎన్ కౌంటర్‌ల పేరిట చంపినా ప్రశ్నించేందుకు రాజ్యాంగం జాతీయ మానవ హక్కుల కమిషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. తప్పు చేసిన ఏ వ్యక్తినైనా చట్టపరంగానే శిక్షించాలే కాని చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుని ఏ విధమైన చర్యలకు పాల్పడొద్దని తెలిపారు. అలాంటి పరిస్థితులు తలెత్తినప్పుడు మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి విచారించనున్నట్టు తెలిపారు. ఈ అసోసియేషన్ ద్వారా నియమించ బడిన సభ్యులు మానవ హక్కులను పరిరక్షించడం, జైళ్లలో ఉన్న ఖైదీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని మార్గదర్శకాలు ఇవ్వడం, మానవ హక్కుల రంగంలో పరిశోధన చేపట్టడం, ప్రజలకు మానవ హక్కుల పట్ల అవగాహన కల్పించడం, సామాన్య ప్రజలకు వారి స్వేచ్ఛకు భంగం కలుగ కుండా చూడాలని సూచించారు.

నవతెలంగాణ 2
నిజామాబాద్
మంగళవారం డిసెంబర్ 26, 2023 www.navatelangana.com

క్రిస్టియన్లకు దుస్తుల పంపిణీ



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్‌లో క్రిస్మస్ పండగను పురస్కరించుకొని క్రిస్టియన్లకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. సోమవారం క్రిస్మస్ పండగ సందర్భంగా బషీరాబాద్ చర్చిలో సర్పంచ్ సక్కారం అశోక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందజేసిన నూతన దుస్తులను పలువురు క్రిస్టియన్లకు సర్పంచ్ అశోక్ చేతుల మీదుగా పంపిణీ అందజేశారు. క్రిస్టియన్లకు గ్రామస్తుల తరపున సర్పంచ్ అశోక్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలను చేశారు. కార్యక్రమంలో బాశెట్టి గంగాధర్, నేల్లా రమేష్, స్థానిక పాస్టర్ ఎం.రణవీర్, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలకు కేకులను పంపిన ఎమ్మెల్యే


పాస్టర్‌కు కేక్ అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

క్రిస్మస్ పండగ సందర్భంగా సోమవారం చర్చిలలో జరిగే క్రిస్మస్ వేడుకలకు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి కేకులను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చర్చి పాస్టర్లకు కేకులను అందించారు. క్రీస్తు జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బోధన్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, సాలురా మండల అధ్యక్షులు మందర్నా రవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఖాజాపూర్ అశోక్, మాజీ ఎంపీటీసీ చీల శంకర్, దేవదానం, జోజయ్య, సిరిసే ప్రహ్లాద్, చర్చ్ ఫాదర్, నాయకులు పాల్గొన్నారు.


ఆర్మూర్: పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే పోచారం


ఎడపల్లి: కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు


ఆర్మూర్‌లో...


రెంజల్‌లో...

ఏసుక్రీస్తు ప్రపంచశాంతికి మార్గదర్శకుడు

- ఘనంగా క్రిస్మస్ సంబరాలు
- క్రైస్తవుల ప్రత్యేక ప్రార్ధనలు
- చర్చీల్లో బైబిల్ సందేశాలు
- భక్తిశ్రద్ధలతో క్రీస్తు ఆరాధనలు
- భక్తులతో కిక్కిరిసిన చర్చి ప్రాంగణాలు


కంఠేశ్వర్: సిఎస్ఐ చర్చిలో ఏసేక్రీస్తు బోధనలు వినిపిస్తున్న పాస్టర్


కంఠేశ్వర్: సిఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రీస్తును స్తుతిస్తూ భక్తి పాటలు పాడారు. చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ ట్రీ, క్రీస్తు జననం తెలిపే పశువుల పాక ఆకట్టుకున్నాయి. పలువురు శాంతాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకున్నారు.ప్రార్థనా మందిరాల్లో కేక్ కట్ చేసివేడుకలను నిర్వహించారు. నేతలు, అధికారులు చర్చిలకు వెళ్లి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. చర్చి ప్రాంగణాల్లో బాల యేసు జన్మించిన పశువుల పాకలను ఏర్పాటుచేసి విద్యుద్దీపాలతో ఆలంకరించారు. ఏసు క్రీస్తు రాకను స్వాగతిస్తూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సామూహిక ఆరాధనలు, ప్రార్ధనలు, భజనలు, భక్తి గీతాల ఆలాపనలతో వేడుకలు అంబరాన్నంటాయి.

నిజామాబాద్ జిల్లాలోని కంఠేశ్వర్ సిఎస్ఐ చర్చి, సుభాష్ నగర్ నిర్మలహృదయ సెయింట్ ఆన్స్ చర్చి, కంఠేశ్వర్ లోని ఇండియన్ పెంట కోస్త చర్చి, దుబ్బ, వినాయక్ నగర్ వర్ని రోడ్డునాగారం, తదితర ప్రాంతాల్లోని చర్చిలలో సందడి నెలకొంది. పశువుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. చర్చి ప్రాంగణాల్లో సాముహిక ఆరాధనలు, ప్రార్ధనలు చేశారు. పరిశుద్ధ గ్రంథము బైబిల్ వాక్యాల గ్రంథ పఠనం నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలు సంబరాలతో అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఫాదర్‌లు పొరుగువారిని ప్రేమించాలంటూ ప్రేమ తత్వాన్ని లోకానికి పరిచయం చేశారన్నారు.

సపోస్ క్రిస్టమస్‌తో ఆరంభమైన క్రిస్మస్ వేడుకలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు క్రీస్తు జనన సన్నివేశాన్ని చాటే పశువుల పాక ఆయన జన్మించినట్లు చాటిన నక్షత్రంతోపాటు రంగురంగుల విద్యుద్దీపాలతో ఏర్పాట్లు చేశారు. కేకును కట్‌చేసి సంబరాలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ క్రిస్మస్ సంబరాల్లో చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్‌లో గల సిఎస్ఐ చర్చిలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరిమనులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాలకు అన్ని మతాలకు సమానంగా చూస్తుందన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం సెక్యులర్ పార్టీ అన్నారు. నగరాన్ని అందరం కలసి కట్టుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టె పథకంలో అన్ని వర్గాలకు సమాన్యాయం జరుగుతుందన్నారు. జన్‌ధన్ పథకం నుంచి మొదలు పెడితే ఆయుష్మాన్ భారత్ పథకం వరకు అన్ని వర్గాల ప్రజలకు అందుతుందన్నారు. తనతో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అండగా ఉంటాన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ న్యాలం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, జన్స్, జోసెఫ్, డేవిడ్, పాల్గొన్నారు.

క్రిస్మస్ పండగ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, రాఘవేందర్ సీఎస్ఐ చర్చిలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

నవీపేట్: శాంతికి చిహ్నం ఏసుప్రభువు అని సర్పంచులఫోరం జిల్లా అధ్యక్షులు ఏటీఎస్ శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంతోపాటు కోస్లి గ్రామ చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి చిహ్నంగా ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆయన సూచించిన మార్గంలో నడిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. అనంతరం క్రిస్మస్ సందర్భంగా ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూమి రెడ్డి రవి, ఉపసర్పంచ్ విట్టల్, మత పెద్దలు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం సంబురంగా నిర్వహించుకున్నారు. మండలంలోని పిప్రి గ్రామంలోని ఎల్- షద్దాయ్ చర్చ్ నందు క్రిస్మస్ పండగ ఘనంగా నిర్వహించారు. ఫాస్టర్ జి శేఖర్ ఇడ్విన్ మాట్లాడుతూ.. ప్రపంచ మానవాళి కోసం క్రీస్తు యేసు పుట్టారని, ఇది ప్రపంచానికి గొప్ప పండుగ అని, ప్రజలంతా క్రీస్తు మార్గంలో నడవాలని బోధించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల నడుమ క్రిస్మస్ పండుగ ఆనందంగా జరిగింది. కార్యక్రమంలో సంఘ ఫాస్టర్ జి.శేఖర్, ఎడ్విన్, సంఘ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

ఎడపల్లి: మండలంలోని ఎడపల్లి, వడ్డేపల్లి, ఎంఎస్సీ ఫారం, పోచారం, ఏఆర్పి క్యాంప్‌ల్లోని చర్చిలలో క్రైస్తవులు, పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎడపల్లిలోని చర్చిలో పాస్టర్ బెతానియ ఫిలోసఫి తిమోత్‌రాజ్, అలాగే క్రైస్తవ సోదరుల సమక్షంలో కేక్ కట్ చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పాస్టర్ క్రైస్తవులకు ఏసుప్రభు జీవిత చరిత్రపై సందేశమిచ్చారు. అనంతరం పాస్టర్లు చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అశోక్, పాదర్లు పాల్గొన్నారు.

రెంజల్: ప్రేమ భావాన్నిసేవ తత్వరతను బోధించిన ఏసుక్రీస్తు జన్మదినం నేడు యావత్ మానవ జాతికి సంతోషకరమైన రోజని చర్చ్ పాదర్ అనంతరావు స్పష్టం చేశారు. నీతి, ప్రేమ, కరుణలతో ప్రపంచానికి చాటిన మహానీయుడని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ పెద్దలు ఏ. అభిషేక్, ఏ. దేవరాజ్, ఎస్. స్వామి దాస్, బి. రాహుల్, ఏ .సంతోష్, ఎస్. వినయ్, ఈ. సంధ్యారాణి, జాన్, ఏ .మోహన్, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని ప్రజలు క్రిస్మస్ సందర్భంగా యేసు క్రీస్తు పాటలతో భజనలు చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్నారు. పాస్టర్లు క్రిస్మస్ ఘనతను వివరించారు. చివరగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపిస్తూ సెలెబ్రేషన్స్ ఘనంగా ముగించుకున్నారు

రెంజల్: మండలంలోని నీల క్యాంపు, వీరన్న గుట్ట, దూపల్లి గ్రామాలలో క్రైస్తవ సోదరులు ఘనంగా క్రిస్టమస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ వినోద్ మాట్లాడుతూ ప్రేమకు ప్రపంచశాంతికి ఏసుక్రీస్తు సందేశం ఆచరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిస్టర్ ఎస్.నిర్మల, శశి, ఎమ్మెల్ రాజు, కే సీ రాజు, బాలా చారి తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: ఇందల్‌వాయి మండలంలోని తిర్మన్ పల్లి గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారెడ్డి సంతోష్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: ఏసుక్రీస్తు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని చర్చిలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ వేడుకల్లో క్రీస్తు జన్మ వృత్తాంతం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చర్చలలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. జాడి జమాల్పూర్, ఊట్పల్లి గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పంపిన కేక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు టప్పా సాయిలు, భాస్కర్‌రెడ్డి తదితరులు చర్చి పాస్టర్లకు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మహిళలు, యువకులు, క్రైస్తవ మత పెద్దలు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు క్రైస్తవ గీతాలతో సందడి చేశారు. కార్యక్రమంలో క్రైస్తవ మత పెద్దలు అంతయ్య చౌదరి, ఆశన్న, పానుగంటి సాయిలు,నాయకులు అహ్మద్, నరసయ్య, అబ్దుల్ ఖాదర్, సంజీవ్, పరుశురాం క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: ఏసుప్రభువు పశువుల పాకలో జన్మించాడని చర్చి పాస్టర్ శశి ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో పాస్టర్ శశి ప్రకాష్ మాట్లాడుతూ.. మనం ఇతరులకు సహాయం చేయకున్నా వారికి నష్టం చేయకుండానైనా ఉండాలని కోరారు. తోటి మనుషులను ప్రేమించినట్లయితే ఏసుక్రీస్తును ప్రేమించినట్లేనని అన్నారు. మనలో ఉన్న ఈర్ష్య ద్వేషం అసూయను తొలగించి ఈ జీవితంలో కొనసాగాలని సూచించారు. అనంతరం సాయంత్రంవేళ కల్చరల్ ప్రోగ్రామ్ చిన్నపిల్లలతో నిర్వహించారు. ఆటపాటలతో నాటికలతో యేసుక్రీస్తు జన్మదిన సందేశాన్ని అందించారు. మండల కేంద్రంలోని మన్నా చర్చి, బిలివర్ చర్చి, షద్రక్ చర్చిలలో క్రైస్తవులు నూతన వస్త్రాలు ధరించి చర్చిలలో పాటలు పాడుతూ దేవుణ్ణి స్తుతించారు. కార్యక్రమంలో పలు గ్రామాల చర్చిల పాస్టర్లు, పాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

వర్ని: కిస్మస్ వేడుకల సందర్భంగా మాజీ స్పీకర్, నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్ని సిఎస్ఐ, బాన్సువాడ పట్టణం లో చర్చిలలో కేక్ కట్ చేసి కిస్మిస్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గిరి, కార్యదర్శి గోపాల్ నామాల సాయిబాబా, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


కంఠేశ్వర్: సిఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత






రెంజల్: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


జక్రాన్‌పల్లిలో...


నవీపేట్‌లో...


జక్రాన్‌పల్లిలో...


కంఠేశ్వర్: సిఎస్ఐ చర్చిలో పాటలు పాడుతున్న క్రైస్తవులు


బోధన్‌లో...


సిరికొండలో...


క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న చిన్నారులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

గర్భిణికి రక్తదానం



నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణీలకు అత్యవసరంగా ఓ పాజిటివ్, రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులను సంప్రదించడంతో హోన్నాజీపేట గ్రామానికి చెందిన పెద్ద గొల్ల సుదర్శన్ యాదవ్ సహ కారంతో వారికి కావలసిన ఓ పాజిటివ్ రక్తం సకాలంలో అందజేసినట్టు నిర్వహకులు తెలిపారు. ఒక్క ఫోన్ చేయగానే వెంటనే స్పందించి రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సుదర్శన్ జిల్లా రక్తధా తల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధి మ్యాన రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-నిజాంసాగర్

మమ్మద్ నగర్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త అయిన మంగ సంగమేశ్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులను చూసి వేరే పార్టీ కార్యకర్తలు నాయకులు ఆకర్షితులు అవుతున్నారనీ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జిల్లా ఎస్టి సెల్ ఉపాధ్యక్షులు లోక్యనాయకు, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


భిక్కనూర్: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


లింగంపేట్: క్రిస్మస్ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు


నాగిరెడ్డిపేట్‌లో...

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

క్రిస్మస్ పండగ పురస్కరించుకొని సోమవారం క్రిస్టియన్లు క్రిస్మస్ పండగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో గల చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పండగను నిర్వహించుకున్నారు. ప్రార్థనలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. చర్చిలలో యేసు ప్రవచనాలను బోధించారు.

లింగంపేట్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను సోమవారం నిర్వహించారు. క్రైస్తవ సోదరులకు అతి పెద్ద పండుగ అయిన క్రిస్మస్ పర్వదినాన క్రైస్తవ సోదరులు కొత్త బట్టలు ధరించి ఉదయం గ్రామాల్లోని చర్చిలో వద్దకు వెళ్లారు. అనంతరం చర్చల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ప్రత్యేక ప్రార్ధనలతో కొలిచారు. ఏసుప్రభు చరిత్రను పాస్టర్లు వివరించారు. ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు చేసుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పోల్కంపేట్, మోతే, కన్నాపూర్, పర్మల్ల, సంగారెడ్డి, రాంపూర్, శెట్టిపల్లి, శెట్టిపల్లి సంగారెడ్డి, ఎక్కపల్లి, లింగంపేట మండల కేంద్రంలో జీవధాన్ తదితర చర్చల్లో పెద్ద ఎత్తున క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకున్నారు.

లింగంపేట మండల కేంద్రంలోని శాలెం చర్చిలో ప్రార్థన మందిరం మండల కాంగ్రెస్ నాయకులు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు లింగంపేట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నారా గౌడ్, వంజరి ఎల్లమయ్య, సాయిరాం, డాక్టర్ రాజు, రవి గౌడ్, ప్రసాద్ గౌడ్, డాక్టర్ విట్టల్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి: మండలంలోని రామారెడ్డి, రెడ్డిపేట్, అన్నారం, మద్దికుంట, ఉప్పల్వాయితో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రెడ్డి పేటలో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయా చర్చిల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా చర్చి పాస్టర్లు, కంచం రాజు, చంద్రం, కీసరి రాజు, కూడెల్లి బాలరాజు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

భిక్కనూర్: మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని చర్చిలో సోమవారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ జాన్సన్, ఉప సర్పంచ్ బిక్షపతి కేక్ కట్ చేసి ఉత్సవాలను నిర్వహించారు. చర్చిలో పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుడుం స్వామి, పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సదాశివనగర్: సదాశివనగర్ మండలంలోని పలు గ్రామాలలోని చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుత్ దీపాలతో క్రిస్మస్ ట్రీలతో అందగా అలంకరించారు. ప్రార్ధన మందిరంలో క్రీస్తు జననం గురించి వివరించారు. పలు గీతాలను ఆలపించి ఒకరికొక్కరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నృత్యాలతో చిన్నారులు అకట్టుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


నగిరెడ్డిపేట్: ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


సదాశివనగర్‌లో...


రామారెడ్డి: చర్చిలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు

అయ్యప్ప మహా పడిపూజ



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని సోమవారం అయ్యప్ప మాలదారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ముదిగొండ చంద్రం గురుస్వామి వేద బ్రాహ్మణులు అయ్యప్ప మహా పడిపూజనుఘనంగా నిర్వహించారు.

ఆవును రక్షించిన వెటర్నరీ అసిస్టెంట్



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గోశాలలో సోమవారం వెటర్నరీ అసిస్టెంట్ హాజి ఆవును రక్షించాడు. సోమవారం సెలవు దినం కావడంతో గోశాలలో గర్భంతో ఉన్న ఆవు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గోశాల నిర్వాహకులు వెటర్నరీ అసిస్టెంట్ కు ఫోన్ చేయగా వెంటనే స్పందించి, గోశాలకు చేరుకొని ఆవు గర్భంలో దూడ చనిపోయినట్లు గుర్తించి క్లిష్ట పరిస్థితుల్లో చనిపోయిన దూడను బయటకు తీశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఆవును క్షేమంగా రక్షించారు.

భజన మండలి పోటీలో ద్వితీయ బహుమతి



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని లింగంపల్లి గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం ఆధ్వర్యంలో దత్త జయంతి సందర్భంగా భజన మండలి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సదాశివనగర్ గ్రామ భజన మండలికి ద్వితీయ బహుమతి వచ్చినట్లు భజన మండలి సభ్యులు వడ్ల మురళి సోమవారం తెలిపారు.

కూచిపూడిలో గిన్నిస్ రికార్డులో సాయిసహస్ర



నవతెలంగాణ-నిజాంసాగర్

ఒకేసారి 3782 మంది కళాకారులు ఏడు నిమిషాల పాటు లయబద్ధంగా కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించి గిన్నిస్ బుక్ లో చోటు సాధించారు. ఇందులో నిజాంసార్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన కుమ్మరి శ్రీలత నాగరాజు దంపతుల కుమార్తె అయిన కుమ్మరి సాయి సహస్ర గిన్నీస్ రికార్డు సాధించడంలో తన వంతు పాత్ర పోషించడం పట్ల స్థానికులు అభినందనలు తెలియజేస్తునఆనరు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం వేదికలో ఆదివారం భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత ప్రదర్శన చూపారులను మంత్రముగ్ధులను చేసింది. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొని జనుత శబ్దం అంశంపై ఏడు నిమిషాల పాటు నృత్య ప్రదర్శన చేసి అబ్బురపరిచారు. రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క ఈ ప్రదర్శనను వీక్షించి హర్షధ్వానాలు చేశారు. 2020 ఫిబ్రవరి 2న చెన్నైలోని త్యాగరాయ చారిటబుల్ ఆధ్వర్యంలో 1183 మంది కళాకారులతో నిర్వహించిన ప్రదర్శన రికార్డును వీరు బద్దలు కొట్టారు. దీంతో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పర్యవేక్షకుడు రుషనాద్ రికార్డును ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. గురువు పసుమర్తి శేషబాబు శిక్షణలో కళాకారులు ఈ నృత్య అధ్యాయాన్ని చేపట్టారు. మండల అమ్మాయి గిన్నిస్ రికార్డ్ సాధించడంలో తన వంతు పాత్రను పోషించినందుకు మండల వాసులు అభినందనలు తెలియజేశారు.


లింగంపేట్: చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కామారెడ్డిలో...


భిక్కనూర్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఘనంగా వాజ్‌పేయి జయంతి

నవతెలంగాణ-లింగంపేట్

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జక్సాని దత్తు రాములు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లారం సాయిలు, జక్సాని విట్టల్, దాసరి అనిల్, కోలా అల్లూరి, ఎన్నార్ వెంకటి నారాయణరెడ్డి, నీల అనిల్ కుమార్ మ్యాదరి, ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భిక్కనూర్: దేశ మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయి జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమ వారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకు ముందు చౌరస్తా వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నర్సింలు, పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి రమేష్, రంజిత్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని జంగంపల్లి, రామేశ్వర్ పల్లి తదితర గ్రామాలలో జయంతి వేడుకలను నిర్వహించారు.

కామారెడ్డి: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని కామారెడ్డి బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకుల భరత్ మాట్లాడుతూ అధికారం వస్తుంది పోతుంది, పార్టీలు వస్తాయి, పోతాయి ఈ దేశం ఎప్పటికీ నిలిచే ఉంటుందని మేము అధికారాన్ని మాత్రమే వదిలేస్తున్నాము అంతేకానీ ఈ దేశం పట్ల మాకున్న బాధ్యతని కాదు అని ప్రధానిగా అవిశ్వాసం సంద ర్భంగా అటల్ పార్లమెంటులో ప్రసంగించారని, ఎన్నికల్లో ఓడిపోయినా తమ జీవితం ఈ దేశ సేవకే అంకితమని హితోపదేశం చేసిన ఆయనను బీజేపీ కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. నాడు ఇలాంటి మహినీయుల ఎనలేని కృషి వల్లే నేడు భారతీయ జనతా పార్టీ అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించి నేడు భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మోడి నాయకత్వంలో ముందుకు సాగుతుందని, ఈ ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తూ విశ్వ విజేతగా ఒడిఒడిగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు.

నీటిసమస్య తీర్చేందుకు బోరు


బోరు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నీటి సమస్య తీర్చడానికి నూతనంగా బోర్ తవ్వకం పనులు చేయించినట్టు జడ్పీటీసీ మనోహర్ రెడ్డి తెలిపారు. మండలంలోని మెల్లకుంట తండాలో బోరు తవ్వకం పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ ద్వారా మంజూరైన రూ.లక్ష 25 వేల నిధులతో నూతన బోరు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ కేస్లీ వసురం గ్రామస్తులు ఉన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం


హైమస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్, జడ్పీటీసి

నవతెలంగాణ-బాల్కొండ

చిట్టాపూర్ గ్రామంలో సోమవారం హైమస్ట్ లైట్‌ను సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్, జడ్పీటిసి లావణ్య వెంకటేష్ సోమవారం ప్రారంభించారు. జడ్పీటిసి నిధుల నుండి ఒక్క లక్ష 25 వేల రూపాయలతో హైమస్ట్ లైట్లు ఏర్పాటు చేయించినట్టు తెలిపారు. సహకరించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి సర్పంచ్, గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కవితా శ్యామ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు న్యవనంది సాయన్న, ఉప సర్పంచ్ రాజేందర్, ప్రకాష్, గంగాధర్, హరీష్, నారాయణ, ఇంకొల్ల రాజన్న, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట వీరుడు.. కేవల్ కిషన్ ముదిరాజ్

- నేడు వర్ధంతి : ముదిరాజ్ సంఘం



నవతెలంగాణ-కామారెడ్డి

'నా జనన.. మరణాలు నాకు తెలియదు. కానీ నా బతుకంతా ప్రజల కోసమే' అని నమ్మిన ప్రజా నాయకుడు కేవల్ కిషన్ ముదిరాజ్ అని ముదిరాజ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్ అన్నారు. స్వాతంత్ర సంగ్రామం నుంచి నిజాం నిరంకుశ పాలనపై పోరాడిన వీరుడు అని కొనియాడారు. ఆయన వర్ధంతి పురస్కరించుకొని నేడు జాతర పేద ప్రజల ఎడ్లబండ్ల యాత్ర చేపట్టనున్నట్టు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పేదల పక్షపాతిగా, వారి బతుకులో పోరాడే స్ఫూర్తి నింపిన అమరయోదుడు కేవల్ కిషన్ ముదిరాజ్ అని శ్లాఘించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయనో అగ్నికణం, రజాకర్లకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు. జాగీరుదారుల,పెత్తందారుల కోరలు పీకిన సింహస్వప్నం అని, వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, భూస్వాములను గడగడలాడించి పేదప్రజలకు భూములు పంచి వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడన్నారు. ఆయన పోరాట పటిమ, మెరుపు దాడి,ప్రజల చైతన్య స్ఫూర్తి మింగుడు పడని కొందరు దొరలు భూస్వాములు, పెత్తందార్లు రోడ్డు ప్రమాదం ముసుగులో కెవాల్ కిషన్ ముదిరాజ్‌ను చంపిన రోజు నుండి నేటికి 60 యేళ్లు గడిచిన ఆయన వర్ధంతిని మరవని ప్రజల మనిషికి ఘనంగా నివాళులు అర్పిస్తూ ఉన్నారని వివరించారు.

స్వాతంత్ర సంగ్రామం నుండి నిజాం నిరంకుశ పాలన విమోచన వరకు పోరాటం సాగించిన అమర త్యాగి కేవల్ కిషన్ ముదిరాజ్ అని అన్నారు. దున్నేవాడిదే భూమి అంటూ భూస్వాముల మిగులు భూముల్లో జెండాలు ప్రజలతో పాతించారని, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో మెదక్ జిల్లాలోని జోగిపేటలో ఆంధ్రమహాసభ ఏర్పాటు చేశారని, దీనికి అనూహ్య స్పందన లభించినట్టు తెలిపారు. పెత్తందారుల పై తిరుగుబాటు బావుట ఎగురవేయడంతో ఆయనకు ఎనలేని గుర్తింపు లభించింది. అప్పట్లో మెదక్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ ద్వారా తహశీల్దార్ ఉద్యోగం ఇస్తామని ప్రభుత్వం నుండి పిలుపు కూడా వచ్చింది కానీ దానిని ప్రజల కోసం త్యజించారు. మెదక్ డివిజన్‌లోని కాట్రియాల, పాతూరు, అక్కన్నపేట, జక్కన్నపేట, మాసాయిపేట గ్రామాల్లో నిరుపేదలకు వేల ఎకరాలభూములు ఇప్పించిన పేదల నాయకుడు అయ్యారు. ఊరూర కమిటీలు వేసి పోరాటాన్ని గడప గడపకు తీసుకెళ్లారు.

1960 డిసెంబర్ 26న వెల్దుర్తి మండలం మాసాయిపేట్‌కు ఆయన సన్నిహితుడు లక్ష్మయ్యతో బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా చేగుంట మండలం పొలంపల్లి గేటు వద్ద అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం పేరుతో చంపేశారని అన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తిని పోరాటం నచ్చని పెత్తందారులు, భూస్వాములు హత్య చేయించి, దీనిని రోడ్డు ప్రమాద మృతిగా చిత్రీకరించారన్నది అనాడు ఆరోపణలు వ్యక్తమైనట్టు తెలిపారు. ప్రమాదం జరిగినచోటే కామ్రేడ్ కేవల్ కిషన్, ఆయన సన్నిహితుడు లక్ష్మయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రతి యేటా డిసెంబర్ 26న ప్రజలు ఎడ్ల బండ్లు ఊరేగించి ఉత్సవాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆయనపై ఉన్న అభిమానం తో చాలా గ్రామాల్లో పిల్లలకు ఆయన పేర్లు పెట్టుకున్నారని తెలిపారు. ఊరూరా విగ్రహాలను ఏర్పాటు చేశారు. నేటికి ఆయనపై బుర్రకథలు, ఒగ్గుకథలు పల్లెల్లో వినిపిస్తుంటాయని తెలిపారు. కామ్రేడ్ కిషన్ పేద ప్రజల కోసం చేసిన పోరాటం, త్యాగాలకు గుర్తుగా ఆయన వీరగాదను పాటలుగా ఆయనను దేవుడిగా పూజిస్తూ ఇప్పటికీ పొలంపల్లి సమీపంలో జాతర, నిర్వహిస్తున్నారంటే కామ్రేడ్ కెవల్ కిషన్ ముదిరాజ్ ఎంత గొప్ప వారో మనకు తెలుస్తుంది. ఇలాంటి వ్యక్తి ముదిరాజ్ అయినందుకు గర్విద్దాం అన్నారు. అమర వీరుని ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | డిసెంబర్ 26, 2023 | www.navatelangana.com

రైతులు ఆందోళన చెందవద్దు

తూంపల్లి సొసైటీ సీఈఓ దేవీలాల్

నవతెలంగాణ-సిరికొండ



మండల కేంద్రంలోని తూంపల్లి సొసైటీలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు వెంటనే తీసుకెళ్లాలని సొసైటీ సీఈఓ దేవీలాల్ సోమవారం తెలిపారు. దేవీలాల్ మాట్లాడుతూ మొత్తం తూంపల్లి సొసైటీలోని నాలుగు గ్రామాలకు గాను ఐదు వందల మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలకు రెండు వందల మెట్రిక్ టన్నుల బస్తాలు వచ్చాయని అన్నారు. మిగతావి ఈ రెండు మూడు రోజులలో వస్తాయని, రైతులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇక్కట్లు కలగకుండా యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు.

మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సిరికొండ



మాజీ మంత్రి యోగక్షేమాలు తెలుసుకుంటున్న నాయకులు

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి శనిగరం సంతోష్ రెడ్డిని తన నివాసంలో కలిసి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు సిరికొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి గొల్ల ఎర్రన్న, చందర్ నాయక్, సంతోష్ నాయక్ మండల కిసాన్ ఖేత్ అధ్యక్షులు గాదారి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతులు దహనం

నవతెలంగాణ-కంఠేశ్వర్



మనుస్మృతి ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

మనుస్మృతి ప్రతులను నిజామాబాద్ కెవిపిఎస్ నాయకులు సోమవారం దహనం చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షులు నల్వాల నర్సయ్య మాట్లాడుతూ.. నేడు బిజెపి ప్రభుత్వం కులమతాల మధ్య చిచ్చులు పెడుతూ సనాతనధర్మం అంటూ మనువాదాన్ని తెరపై తీసుకురావాలని చూస్తోందన్నారు. సనాతన రాజ్యాంగాన్ని అమలు చేయబోతుందని, దాని రద్దుకై పోరాడుదామని అన్నారు. 1927లో చెరువు నీళ్ల కోసం అంటరాని వారు పోరాటం చేస్తున్న సమయంలో హిందూ మతం సమాజంలో సృష్టించిన అంటరానితనాన్ని రూపుమాపుటకు డిసెంబర్ 25న మన ధర్మాన్ని దహనం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిశ్చయించుకున్నారని తెలిపారు. దానిలో భాగంగానే దహనం చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో కేతావత్ నెహ్రూ, బి. మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ గృహప్రవేశానికి విచ్చేసిన పోచారం

నవతెలంగాణ-మోస్రా(వర్ని)



వేడుకల్లో పాల్గొన్న పోచారం

జడ్పీటీసీ గుత్తప్ప విజయ భాస్కర్‌రెడ్డి నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ ఏమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. జడ్పీటీసీ ఏర్పాటు చేసిన విందును ఆయన స్వీకరించి నూతన గృహాన్ని ప్రారంభించారు. అష్టఐశ్వర్యాలతో ఆస్వాదించి మరెన్నో పదవులను పొందాలని ఆయన జడ్పిటిసిని, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో లక్ష్మణ్- సర్పంచ్ సత్యనారాయణ, ఆర్డిఓ రాజేశ్వర్, జలాల్పూర్ గంగాధర్, జడ్పిటిసి హరిదాస్, పిఎసిఎస్ చైర్మన్ నామాల సాయిబాబా, బాన్సువాడ మున్సిపాలిటీ చైర్మన్ జంగం గంగాధర్ తదితరులు ఉన్నారు.

వీర్‌బాల్ దివస్ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

వీర్ బాల్ దివస్ సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో గాజులపేట్‌లో సోమవారం నిర్వహించారు. అఖాలి సేవ జాత సెక్రెటరీ చరణ్ జీత్‌సింగ్ ముఖ్యఅతిథిగా దర్శన్ సింగ్ ఆధ్వర్యంలో అమరవీరుల త్యాగానికి గుర్తింపుగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గురుద్వారా ఆధ్వర్యంలో శిబిరాన్ని ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 40మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు శిబిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బలిదాల వారోత్సవాల సందర్భంగా రక్తాన్ని చిందించకుండా రక్తాన్ని దానం చేయాలని పిలుపునిచ్చారు. ఆకలి సేవక్ జాత ఆర్గనైజర్స్‌కి రెడ్‌క్రాస్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆకలి సేవా జాత సెక్రటరీ చరణ్ జీత్ సింగ్, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి కరిపే రవీందర్, డాక్టర్ ఆశిష్ మెడికల్ ఆఫీసర్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలపై కాంగ్రెస్ చొరవ చూపాలి

నవతెలంగాణ-ముప్కాల్

దివ్యాంగుల సమస్యలపట్ల అధికార కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని 'విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి' జిల్లా అధ్యక్షులు గోపు శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగులకు మంజూరు చేసే సదరం సర్టిఫికెట్ మంజూరు విషయంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సదరం సర్టిఫికెట్‌లో సమయపాలన పెంచేలా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు దాదాపు 14 లక్షల మందికి పైగా ఉన్నారని తెలిపారు. తమపై ప్రత్యేక దృష్టి సారించి బ్యాక్‌లాగ్ పోస్టులు, బ్యాంకుల్లో సబ్సిడీ రుణాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గత ప్రభుత్వాలు తమను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేలా చూస్తారని ఆశిస్తున్నామని తెలిపారు. వికలాంగుల పింఛన్లను రూ.5 వేలకు పెంచాలని కోరారు.

ఐక్యత మహాసభను జయప్రదం చేయాలి

- సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా

నవతెలంగాణ-ఎడపల్లి

ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న ఐక్యత మహాసభను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మల గంగాధర్ పిలుపునిచ్చారు. సిపిఐ (ఎంఎల్), సిపిఐ(ఎంఎల్)రివల్యూషనరీ ఇన్షియేటివ్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఈమూడు పార్టీల వీలినం సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యత మహాసభ జయప్రదంకోసం సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఎడపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జానకంపేటలో సోమవారం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుమ్మల గంగాధర్ మాట్లాడారు. మారిన పరిస్థితులను సరిగ్గా అంచనా వేసుకోలేక పోయిందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశపెట్టుబడి దారి విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 15 రాష్ట్రాల్లోగల మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఐక్యం కావాలని నిర్ణయించిందని తెలిపారు. ఈసభకు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం నరేందర్ డివిజన్ కమిటీ కార్యదర్శి డి రాజేశ్వర్ మండల కమిటీ సభ్యులు కాశ రవి, శ్రీపతి మల్లేష్, సాయినాథ్, బండారి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొబిన్ ఖాన్, అసద్ ఖాన్, సుమన్ గౌడ్‌లు బోధన్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని పీఎస్ఆర్ కన్వెన్షన్‌లో జరిగే ఫంక్షన్‌కు రావాలని సోమవారం ఆహ్వానించారు. దంపతుల మెమొంట్‌ను అందజేసి ఆహ్వానం పలికారు. సుమన్ గౌడ్ ఏర్పాటు చేసిన ఫంక్షన్‌కు తప్పకుండా రావాలని వారు ఆయనను కోరారు.

గ్రామీణ ప్రజల ముంగిట్లోకి కేంద్ర పథకాలు

- వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఎంపీ ధర్మపురి అరవింద్

నవతెలంగాణ-మోపాల్



జక్రాన్‌పల్లి : మాట్లాడుతున్న సర్పంచ్



మోపాల్ : మాట్లాడుతున్న ఎంపీ అరవింద్

వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజల ముంగిట్లోకి తేవడం జరిగిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం గ్రామగ్రామాన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. మండలంలోని సిరిపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ఎం.పీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కేంద్ర పథకాల వివరాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఎంపీ ఆవిష్కరించారు. స్థానికులతో సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. క్యాలెండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సెల్ ఫోన్ ద్వారా స్కానింగ్ చేస్తే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మీకు తెలిసిపోతాయని, ఆ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎంపీ అరవింద్ సూచించారు.

జక్రాన్‌పల్లి:కేంద్ర ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చంద్రకళ బాలకిషన్ సోమవారం అన్నారు. జక్రాన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్, ఉప సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ ఆధ్వర్యంలో భారత్ వీక్షిత్ సంకల్పయాత్ర కార్యక్రమం సోమవారం నిర్వహించారు. వికసిత సంకల్పయాత్ర ఇన్చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో వికసిత భారత సంకల్పయాత్ర వాహనంకు అధికారులు, ప్రజలు చప్పట్లతో స్వాగతం పలికారు. అనంతరం మండల స్థాయి అన్ని శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్‌అ,ర్గుల్ సొసైటీ చైర్మెన్ ఆర్మూర్ గంగాన్న, కో ఆప్షన్ అక్బర్ ఖాన్, పాలకవర్గ సభ్యులు, గ్రామ అభి వృద్ధి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సేవచేస్తా

ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

క్యాంపు కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

పార్టీలకు అతీతంగా సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఇక్కడ పార్టీలకు అతీతంగా సేవ చేయడానికి సిద్ధం ఉన్నామని, ఎన్నికల వరకు రాజకీయం అని ఆ తర్వాత అభివృద్ధి అని తెలిపారు. అందరూ అన్ని సమస్యలు చెప్పుకోవడానికి రావచ్చని, తారతమ్యం లేకుండా సేవ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు , శివ రాజ్ కుమార్, నూతన శ్రీనివాస్, పెద్దోళ్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, పల్లె గంగారెడ్డి, జాగీర్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనపై నేడు జిల్లా ఇంచార్జ్ మంత్రి సమీక్ష

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

పాల్గొనున్న ఉమ్మడి జిల్లా అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా పాలన కార్యక్రమంపై జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమితులైన రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించనున్నారని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమీక్ష సమావేశంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొంటారని అన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమం అమలు తీరుపై జిల్లా ఇంచార్జి మంత్రి ఉమ్మడి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేస్తారని కలెక్టర్ వివరించారు. సంబంధిత అధికారులందరు సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు

నవతెలంగాణ-ఆర్మూర్



ఈనెల 25నుంచి 26 వరకు ఔరంగాబాద్ మహారాష్ట్రలో జరుగు తున్న జాతీయ సాఫ్ట్‌బాల్ ఫెడరేషన్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ఎల్. రాణి, జె.వైశాలి (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల సుద్ధపల్లి), ఎస్.సౌమ్యరాణి (సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల తాడువాయి), డి.మౌనిక(సాంఘిక ట్రైబల్ డిగ్రీ కళాశాల, నాగారం, నిజామాబాద్) పాల్గొంటున్నట్లు అధ్యక్షులు వి.ప్రభాకర్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎం.గంగామోహన్ సోమవారం తెలిపారు. రాష్ట్ర జట్లకు కోచ్ మేనేజర్లుగా గంగాధర్, మౌనిక పాల్గొంటున్నా రని చెప్పారు. ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను, కోచ్ మౌనికను సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజరెడ్డి, సుద్ధపల్లి పాఠశాల ప్రిన్సిపల్ గోదావరి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు టి.విద్యాసాగర్ రెడ్డి, బి.మల్లేష్ గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జైపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి మర్యంటి సుజాత, చిప్ప నవీన్, నల్లూరి లత, సొప్పరి వినోద్ అభినందించారు.

మొక్కు తీర్చుకున్న నాయకుడు

నవతెలంగాణ-సిరికొండ

ఎమ్మెల్యేపైన ఉన్న ప్రేమని చాటుకున్నాడు మండలకేంద్రంలోని దిగంబర్ అనే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. రూరల్ ఎమ్మెల్యేగా రేకులపల్లి భూపతి రెడ్డి గెలిస్తే తమ ఆరాధ్య దైవం లొంక రామస్వామి ఆలయానికి పాదయాత్ర చేసి అన్నదానం చేస్తానని దేవుడికి మొక్కుకున్న మొక్కుకున్నారు. ఈమేరకు సోమవారం దిగంబర్ సిరికొండ నుండి లొంక ఆలయానికి పాదయాత్ర చేసి అందరికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్, ఆలయ కమిటీ అధ్యక్షులు కోల భూపతి, శోభన్, టీసీ జనరల్ సెక్రటరీ మహేష్ రెడ్డి, బాడాల సంతు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ముందడుగు వేసేనా..

- శంకుస్థాపనకే పరిమితమైన సెంట్రల్ లైటింగ్
- పనులకోసం స్థానికుల ఎదురుచూపు

నవతెలంగాణ-మద్నూర్



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు (ఫైల్)

మద్నూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ రోడ్డు నిర్మాణం అభివృద్ధి కోసం తొమ్మిది కోట్ల నిధులు మంజూరైనట్లు అప్పటి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనుల కోసం అక్టోబర్ 4న శిలాఫలకం వేసి భూమి పూజ చేశారు. ఈ సెంట్రల్ లైటింగ్ రోడ్డు అభివృద్ధి పనులు శిలాఫలకానికే పరిమితం అయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే సెంటర్ లైటింగ్ నిర్మాణం కోసం భూమి పూజ చేసి మూడు పూర్తవతున్నా పనులు ఇంకా ప్రారంభం కాలేదు. శిలాఫలకానికి అప్పటి ఎమ్మెల్యే భూమి పూజ చేయగా గ్రామ సర్పంచ్ రోడ్డు నిర్మాణం పనులు ప్రోక్లైన్ ద్వారా ప్రారంభించారు. అయితే పనులు ముందడుగు పడటం లేదని స్థానికులు ఎదురుచూస్తునఆనరు. ఎన్నికల ముందు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాప నలు జరిగినా కూడా అభివృద్ధి పనులు శిలాఫల కానికే పరిమితం కావడం సెంటర్ లైటింగ్ రోడ్డు అభివృద్ధి పనుల పట్ల స్థానిక సర్పంచ్ స్థానిక ఎంపీ టీసీ సభ్యులు మండల ఎంపీపీ మండల జడ్పిటిసి సభ్యులు గతంలో శిలాఫలకం భూమి పూజలో పాల్గొన్నప్పటికీ అభివృద్ధి పనుల పట్ల ఏమాత్రం చొరవ చూపట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సెంట్రల్ లైటింగ్ రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయినట్లేనా లేక ఆ నిధులకు సంబంధిం చిన టెండర్లు పడలేకపోయాయా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం అభివృద్ధి పనుల పట్ల ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించవలసిన అవసరం ఎంతైనా ఉందని మద్నూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బడపహాడ్‌లో పోలీస్ కంట్రోల్ ఏర్పాటు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వర్ని



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

బడాపహాడ్‌లో పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి, భక్తులకు రక్షణ కల్పించాలని సీపీఎం పార్టీ ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ సోమవారం వర్ని ఎస్సై కృష్ణ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనవరి చివరి వారంలో ఉర్సు ఉత్సవాలు ఉన్నందున ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీస్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయిబాబు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజపేయి జయంతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/బోధన్

భారతీయ జనతా పార్టీ మొట్టమొదటి అధ్యక్షులు "భారతరత్న" అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మి నర్సయ్య, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మి నారాయణ, నాయకులు, కార్యకర్తలు అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బస్వాలక్ష్మి నర్సయ్య, ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా చేశారని తెలిపారు. ప్రోఖ్రాన్ అణు పరీక్షలు జరిపి భారత్‌ను అణుశక్తి దేశంగా మార్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఒక్క ఓటుతో ప్రధాన మంత్రి పదవిని సైతం వదిలేసిన త్యాగజీవి అని అన్నారు. దేశం పురోభివృద్ధి కోసం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించారని అన్నారు. కార్యక్రమంలో అల్లపూర్ శ్రీనివాస్, న్యాలం రాజు, పోతన్ కర్ లక్ష్మి నారాయణ, నగ్గోల్ల లక్ష్మి నారాయణ, శివ ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, స్వామి యాదవ్, గడ్డం రాజు, పుట్ట వీరేందర్, బుస్సాపూర్ శంకర్, గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ నాయకులు సోమవారం బోధన్ పట్టణంలోని జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి తన పరిపాలనలో అట్టడుగు వర్గాలు, యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. గ్రామీణ సడక్ యోజనతో ప్రతి గ్రామానికి రోడ్లు వేశారన్నారు. అలాగే కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి దేశ ప్రజల మనసు గెలిచారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్, సుధాకర్, ధర్మ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, గుంత గంగాధర్, వాసు, బొడ్డు రవి, మల్లెపూల గంగాధర్, చరణ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ద్వితీయ స్థానం

నవతెలంగాణ-కంఠేశ్వర్



రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ఫైనల్లో నిజామాబాద్ మహిళా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్టు బాల్‌బాడ్మింటన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈనెల 23వ నుంచి 25వ వరకు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (గ్రౌండ్స్) బాలానగర్, సికింద్రాబాద్‌లో రాష్ట్రస్థాయి సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ మహిళా, పురుషుల క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాల్ బ్యాట్మెంటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అడ్వైజర్ ఎం.శ్రీనివాస్ రావు విచ్చేసి క్రీడాకారులకు బహుమతులను ప్రధాన చేశారు. హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ స్పోర్ట్స్ మేనేజర్ శశాంక్ గోయల్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. నిజామాబాద్ మహిళా జట్టు కరీంనగర్ జట్టుపై 35-27, 35-27 తేడాతో, రంగారెడ్డి జట్టుపై 35-23, 35-22 తేడాతో, నల్గొండ జట్టుపై 35-21, 35-24 తేడాతో, వరంగల్ జట్టుపై 35-30,35-29 తేడాతో విజయం సాధించి ఫుల్ విన్నర్స్‌గా నిలిచి సెమీఫైనల్స్‌కు చేరారు. సెమీఫైనల్‌లో ఖమ్మం జట్టుపై 35-33,35-17 విజయం సాధించి ఫైనల్‌కు చేరారు. ఫైనల్లో వరంగల్ జట్టుపై స్వల్ప తేడాతో 33-35,31-35, నిజామాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో నిలిచిన మహిళా జట్టును జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షులు మానస గణేష్, ప్రధాన కార్యదర్శి శ్యామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, సలహాదారులు ఎన్వి హనుమంత్‌రెడ్డి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు విద్యాసాగర్‌రెడ్డి, మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు కిషన్, కిషోర్, రంజిత్, రాజ్‌కుమార్ కోశాధికారి రాజేశ్వర్, కృష్ణమూర్తి సంఘ సభ్యులు సురేందర్, నాగేష్, నీరాజారెడ్డి, వినోద్, సంజీవ్, మహేష్, సురేష్, త్రుపాస్, సాయిబాబా, మాధురి, భాగ్యశ్రీ, స్వప్న, భాగ్య అభినందించారు.